క్లుప్తంగా

అంగన్‌వాడీ ఆయా పోస్టుకు నోటిఫికేషన్

కాజులూరు: మండలంలో ఖాళీగా ఉన్న పెనుమళ్ళ ఎస్సీపేట అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్టు తాళ్లరేవు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జె.నిభావని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెనుమళ్ల ఎస్సీపేట అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టు ఎస్సీ విభాగానికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణురాలై 1.7.2023కు 21 నుంచి 35 సంవత్సరాలు మధ్య వయస్సు ఉండి, స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు తాళ్లరేవు ఐసీడీఎస్ కార్యాలయం పని వేళల్లో దరఖాస్తు ఫారాలను తీసుకుని, పూర్తి చేసిన ఫారాలను అన్ని సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో డిసెంబరు ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు అందజేయాలన్నారు. జిరాక్స్ కాపీలపై గజిటెడ్ అధికారి సంతకం ఉండాలని తెలిపారు.

మహిళా సంక్షేమానికి కృషి



గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేస్తున్న ప్రసన్నమౌనిక

కాజులూరు: రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగ నేత, గొల్లపాలెం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక అన్నారు. గ్రామంలో 33 మంది మహిళలకు దీపం పథకం ద్వారా మంజూరైన వంట గ్యాస్‌స్టవ్, సిలిండర్లను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కట్టేల పొయ్యితో మహిళలు పడుతున్న ఇబ్బందులు గమనించి ప్రభుత్వం పేదవర్గాలలోని మహిళలకు వంట గ్యాస్ కనెక్షన్ అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు, పంచాయతీ కార్యదర్శులు చెల్లుబోయిన వేణుగోపాలరావు, జహంగీర్, వీఆర్వోలు ఈశ్వర్రావు, వరలక్ష్మీ, తాతరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

రామచంద్రపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సిల్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రగతిలో మహిళలే కీలకం



మహిళా మార్కెట్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్ శ్రీదేవి

రామచంద్రపురం: రాష్ట్ర ప్రగతిలో మహిళలే కీలకమని తలచిన రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి సాధికారతకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి అన్నారు. పట్టణంలోని స్వయం సహాయక సహకార సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మహిళా అర్బన్ మార్కెట్‌ను చైర్ పర్సన్ శ్రీదేవి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. చీరలు, ఫ్యాన్సీ వస్తువులు గృహోపకరణాలు, స్నాక్స్ ఐటమ్స్, తదితరవాటిని విక్రయించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి, మిషన్ టౌన్ కో ఆర్డినేటర్ ఓ మంగాదేవి, సీవోలు, ఆర్‌పీలు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

రేపు పరంజ్యోతి వర్ధంతి సభ

రామచంద్రపురం రూరల్: ప్రజా ఉద్యమాలతో జీవితం గడిపిన కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి వర్ధంతి సభ డిసెంబరు ఒకటో తేదీన ద్రాక్షారామ గుర్రాల పరంజ్యోతి స్థూపం వద్ద నిర్వహించనున్నట్టు ప్రజా సంఘాల నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, వెంటపల్లి భీమశంకరం, బి.సిద్ధూలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు రైతులు, కార్మికులు, దళిత, ఆదివాసీ, మేధావులు, న్యాయవాదులు, కళాకారులు, విద్యార్థులు, పరంజ్యోతి అభిమానులు తరలిరావాలని కోరారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట, కపిలేశ్వరపురం మండలాల్లో బుధవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సందడి నెలకొంది. మండపేట మండలం మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, అశోక్ కుమార్ దంపతులుచే లక్ష్మీగణపతి హోమ పూజలు చేశారు. అయ్యప్ప మాలధారులు పూజాల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. మండపేట పట్టణం స్టేట్ బ్యాంక్ సెంటర్లో వేంచేసి ఉన్న భక్తాంజనేయ స్వామిదేవాలయం శత వసంతోత్సవ ప్రత్యేక పూజల్లో భాగంగా నిర్వహించిన సుదర్శన హోమంలో మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పూజలు చేశారు. ఎర్నేని ప్రభావతి, ముక్కా మేరీ స్వరూపారాణి ఉన్నారు.

పడమర ఖండ్రికలోని ఖణ్వలింగేశ్వర స్వామి ఆలయంలో పెద్దింశెట్టి అశిరిబాబు ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్ష అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామిని దర్శించుకున్నారు.

చలికాలం.. జర భద్రం!



మండపేటలో ఉన్ని దుస్తుల దుకాణం

- జోరుగా స్వెట్టర్ల అమ్మకాలు
- విస్తారంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్, టిబిటియన్ల దుకాణాలు
- ఆదరిస్తున్న రెండు నియోజకవర్గాల ప్రజలు
- ఆన్‌లైన్‌ను వీడి దుకాణాల్లోనే కొనుగోలు



ఉన్ని దుస్తులను ధరించిన నల్లూరుకు చెందిన చిన్నారులు

కపిలేశ్వరపురం: చలికాలం వచ్చేసింది.. చలి చంపేస్తోంది.. చిన్నా పెద్దా అంతా వెచ్చదనం కోసం వెంపర్లాడుతున్నారు. పూర్వం చలిమంటలు వేసుకొని కాచుకునేవారు. ఇప్పుడు వివిధ రకాల ఉన్ని దుస్తులను వినియోగిస్తున్నారు. ఉన్ని దుస్తుల వినియోగం పెరుగుతుండడంతో రాజస్థాన్, మధ్యప్రదేశ్, టిబెటియన్లు వారి సొంత ఊర్లను వదులుకుని వచ్చి ఇక్కడ పలు ప్రాంతాల్లో దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఎంతో దూరం నుంచి వచ్చిన వారిని ఇక్కడ ప్రజలు ఆదరిస్తున్నారు.

రామచంద్రపురం, మండపేట పట్టణాల్లోనూ, వాటి శివారు గ్రామాల్లోనూ ఉన్ని దుస్తుల విక్రయ దుకాణాలు విస్తారంగా వెలిశాయి. ఆయా పట్టణాల బైపాస్ రోడ్డుల్లోనూ, గంగవరం, కొత్తూరు సెంటర్, రాయవరం, ద్రాక్షారామ, కాజులూరు తదిరత మేజర్ గ్రామాల కూడళ్లలోనూ సుమారు 100 దుకాణాల్లో ఉన్ని దుస్తులు విక్రయిస్తున్నారు. ఈ దుస్తులను రూ.300 నుంచి 700 వరకూ విక్రయిస్తున్నారు. ఇప్పుడు అంతా ఆన్‌లైన్ అమ్మకాలు ఉన్నా వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

సొంత ఊరుకు దూరంగా..

చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో టిబెటియన్లు, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వాసుల స్వెట్టర్ల దుకాణాల్లో విక్రయాలు జోరందుకున్నాయి. ఒకప్పుడు కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం వంటి పెద్ద పట్టణ ప్రాంతాలకు పరిమితమైన ఉన్ని దుస్తుల విక్రయ దుకాణాలు ప్రస్తుతం గ్రామాలకు కూడా విస్తరించాయి. ఆయా రాష్ట్రాల వారు ఇంటింటికీ మోటారు బైక్‌లపై అమ్మకాలు చేస్తున్నారు.

సామాజిక ఐక్యతా జీవన చిత్రం..

చలికాలం వచ్చిందనగానే రాజస్థాన్, మధ్యప్రదేశ్, టిబెటియన్లు తమ సొంతూరు వదలి ఇక్కడి ప్రాంతాల్లో ఉన్ని దుస్తులు విక్రయాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. అందుకు కావాల్సిన పెట్టుబడిని సమకూర్చుకుని ఖరీదు చేసి గంపెడాశతో ఇక్కడకు వస్తుంటారు. వారిని స్థానికులు ఆదరిస్తూ దుకాణాలకు ఖాళీ స్థలాలను, అద్దెకు ఇళ్లను సమకూర్చుతున్నారు. సాధారణంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకూ నాలుగు నెలలు పాటు వ్యాపారం జోరుగా సాగుతోంది. పెద్ద దుకాణదారులైతే సీజన్ అయిన తర్వాత సరుకు మిగిలిపోతే స్థానికంగానే భద్రపర్చుకుని తర్వాత ఏడాది సీజన్లో విక్రయిస్తుంటారు.

నాణ్యత, ఆకర్షణలతో..

వివిధ రకాల డిజన్లలో స్వెట్టర్లు అందుబాటులో ఉంచుతున్నారు. స్వెట్టర్లు, మఫ్లర్లు, బ్లాంకెట్లు, జంబుఖానాలు, రెయిన్‌కోట్లు, మంకీ క్యాప్‌లు, గ్లౌజ్‌లు, జర్కిన్లు గరంకోట్లు ఇలా రకరకాల ఉన్ని దుస్తులు విక్రయిస్తున్నారు. అవే దుస్తులను చేతితో అల్లినవి సైతం తీసుకొస్తున్నారు. శ్రమతో కూడిన అల్లిక సరుకుల ధర కాస్త అధికంగా ఉంటుంది. స్వెట్టర్ ధర నాణ్యత, డిజైన్లను బట్టి రూ.300 నుంచి 700 వరకూ ఉంటుంది. చిన్న పిల్లలకు రూ.250 నుంచి 700 వరకూ ఉన్నాయి.

శరీర రక్షణపై అవగాహన అవసరం



చలికాలంలో శరీర రక్షణకు ఉన్ని దుస్తులు మంచివి. వాటిని క్రమం తప్పకుండా శుభ్రపరుచుకుంటూ ధరిస్తుండాలి. ఇంటిలో నిద్రపోతున్నప్పుడు ఉన్ని దుస్తులను వేసుకోవడం మంచిదికాదు. చలి ప్రభావాలకు జాగ్రత్త వహించాలి. పొగమంచు ప్రమాదాలపై అప్రమత్తంగావాలి. చలివంక పేరుతో స్నానం చేయడాన్ని విస్మరించడం అస్సలు చేయకూడదు.

– డాక్టర్ జీవీ గీతాంజలి,
అంగర పీహెచ్‌సీ, కపిలేశ్వరపురం మండలం

సీఎం జగనేతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



మండపేట పట్టణంలో సంక్షేమాన్ని వివరిస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి



నల్లూరులో జెండాను ఆవిష్కరిస్తున్న మహిళ



కాపవరంలో డిస్‌ప్లే బోర్డులు ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు



కె.గంగవరంలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు

కపిలేశ్వరపురం: రాష్ట్రాభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మండపేట పట్టణం 18,19 వార్డుల్లో బుధవారం నిర్వహించిన ×ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే॰ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్యబాబు, కౌన్సిలర్ నాయుడు లక్ష్మీ సౌజన్య, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజులతో కలిసి పర్యటించారు. 9వ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ ఆయా వార్డుల్లో రూ.20.24 కోట్లతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, సచివాలయ కన్వీనర్లు గొడి హైమావతి, దుగ్గిరాల ప్రసాద్, బోనగిరి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధిరెడ్డి రామకృష్ణ, అధికారి శ్రీనివాస్, ఉండమట్ల నాగు, దుగ్గిరాల పొట్టియ్య, దుగ్గిరాల రాజా,సుంకర బాబి, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నల్లూరులో...

కపిలేశ్వరపురం మండలం నల్లూరులో ×ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే॰ కార్యక్రమంలో మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతాంగం సుభిక్షంగా ఉండటానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమన్నారు. సర్పంచ్ కురుపూడి ఉదయశ్రీ, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కురుపూడి శివశంకర్, నాయకులు కురుపూడి రాంబాబు, సవిలే జయంతిబాబు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి

కె.గంగవరం: కె.గంగవరం పంచాయతీ వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామ కోటి లక్ష్మీనరసమ్మ, సచివాలయల కన్వీనర్ తోకల శ్రీను, సొసైటీ అధ్యక్షులు ఈదర రమేష్, కన్వీనర్లు వల్లూ శ్రీను, కోటి వెంకట్రావు, ఈఓపీఆర్డీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాపవరంలో...

రామచంద్రపురం రూరల్: కాపవరంలో ×వై ఏపీ నీడ్స్ జగన్॰ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ యనమదల మంగాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవాని పాల్గొని గ్రామస్తులకు చే సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డులను ఎంపీటీసీ రెడ్నం సతీష్, పంచాయతీ కార్యదర్శి కడియాల వెంకటశ్రీనివాస్, వార్డు సభ్యులు గంధం సత్యవతి, ముద్రగడ వీరబాబు, దంగేటి లోవరాజు, వనుం ఆదినారాయణ, మాజీ సర్పంచులు గీసాల కృపానందం, గీసాల సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు పలివెల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పేదల సంక్షేమం కోసం మళ్లీ జగనే సీఎం కావాలంటూ గ్రామస్తులకు వివరించారు.

సీఎం జగన్‌తోనే పథకాల అమలు సాధ్యం

రాయవరం: సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని, ఆ ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని పసలపూడిలో బుధవారం ×ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే॰ కార్యక్రమాన్ని సర్పంచ్ కదలి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షుడు వెలగల సత్యనారాయణరెడ్డి, పార్టీ నేతలు నల్లమిల్లి వెంకటరెడ్డి, పోతంశెట్టి సత్తిబాబు, మల్లిడి రామారెడ్డి, చింతా సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి సైనికుల్లా కృషి చేయాలి

- పార్టీ మండల కార్యాలయ ప్రారంభంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు



రాయవరంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ త్రిమూర్తులు

రాయవరం: వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. రాయవరంలో వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు బుధవారం ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ త్రిమూర్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలు, మహిళలు, రైతుల అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి క కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్న ఆకాంక్షను ప్రజలు బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణను వచ్చే ఎన్నికల్లో ఓట్ల రూపంగా మలిచి, తిరిగి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు గంగాధరరెడ్డిని ఎమ్మెల్సీ త్రిమూర్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి, కేపీఆర్ సంస్థల డైరెక్టర్ కొవ్వూరి సత్తిబాబు, ప్రముఖ వైద్యుడు తేతల నవీన్, మండపేట ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, దేవస్థానం చైర్మన్ పులగం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్‌లు బొడ్డు శ్రీను, పి.సాయిరామ్మోహన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ఆరిఫ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు వెలగల సత్యనారాయణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న నాయకులు



భీమేశ్వరాలయ ప్రాంగణంలో మొక్కు తీర్చుకుంటున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అస్వస్థకు గురై చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అనిశెట్టి రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పలివెల నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ తదితరులు మాట్లాడుతూ మంత్రి వేణు త్వరగా కోలుకుని ఇంటి చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరాల ఏడుకొండలు, పలివెల నాగరాజు, సర్పంచ్‌లు అంబటి తుకారం, పిల్లి రాంబాబు, కట్టా గోవిందు, ఎంపీటీసీలు తుమ్మూరి సుబ్బలక్ష్మి, కొప్పిశెట్టి లక్ష్మణ్, రెడ్నం సతీష్, నాయకులు పెన్నాడ బుచ్చిరాజు, సంపతి రాజబాబు, దేగల వెంకటరమణ, నక్కా భీమశంకరం తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు రిజిస్టర్ చేయించుకోండి

అయినవిల్లి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంకు క్రీడలపై ఆసక్తి ఉన్న ఔత్సాహికులు రిజిస్టర్ చేయించుకోవాలని ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య కోరారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో రిజిస్టర్ చేయించుకోవచ్చన్నారు. ఈ ఆటల పోటీల్లో కబడ్డీ, కోకో, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ ఉంటాయన్నారు. గ్రామ, మండల వారీగా ఈ పోటీలు ఉంటాయన్నారు. విజేతలుగా నిలిచిన వారు జిల్లా, రాష్ట్ర పోటీల్లో ఆడతారన్నారు.

కొబ్బరిలో అంతర పంటలపై అవగాహన

అయినవిల్లి: కొబ్బరిలో అంతర పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జాతీయ ఉపాధి పథకం ఏపీఓ నాగబాబు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొబ్బరిలో బత్తాయి, నిమ్మ, నారింజ, మామిడి, జీడిమామిడి, మునగ సాగు చేయడానికి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు జాతీయ ఉపాధి పథకం నుంచి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- కపిలేశ్వరపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం



కపిలేశ్వరపురం గ్రామస్తులతో ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం: పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. కపిలేశ్వరపురంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట ఎస్సీ పేటలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీటీసీ గొల్లపల్లి సోనియా, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కట్టా మురళి, పీతల బంగారం, సచివాలయ ఉద్యోగులు, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, అధికారులతో గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ ఇంత స్థాయిలో ప్రజలకు సంక్షేమాన్ని అందించిన దాఖలాలు లేవంటూ గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా పెద్దకాపు, బంటుమిల్లి సాయికుమార్, పిల్లి నిర్మల, బొక్కే సత్యనారాయణ, అరదాని శ్రీదేవి, పిప్పర సంపతరావు పాల్గొన్నారు.

సాకేత్‌రెడ్డికి ప్రతిభా పురస్కారం



రాజ్యసభ సభ్యుడు అశోక్‌కుమార్ మిట్టల్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న వేదసాకేత్‌రెడ్డి

రాయవరం: గ్రామానికి చెందిన కొవ్వూరి వేదసాకేత్ రెడ్డి పంజాబ్ రాష్ట్రంలోని లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నాడు. ఈ విషయాన్ని వేదసాకేత్ రెడ్డి తల్లిదండ్రులు చంద్రకళ, రామారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. సాకేత్‌రెడ్డి పంజాబ్‌లోని జలంధర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్) ఫస్టియర్ చదువుతున్నాడు. ఇంటర్మీడియెట్ తర్వాత వివిధ యూనివర్సిటీలు నిర్వహించిన ప్రవేశ పరీక్షలు రాసిన వేదసాకేత్‌రెడ్డికి లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో 64వ ర్యాంక్ సాధించాడు. రెండు లక్షల మంది విద్యార్థులు హాజరైన పరీక్షలో వేదసాకేత్‌రెడ్డి ప్రతిభకు గుర్తింపుగా లవ్‌లీ యూనివర్సిటీ రూ.లక్ష రూపాయల రివార్డ్‌ను అందజేశాడు. యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో సాకేత్‌కు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అశోక్‌కుమార్ మిట్టల్ చేతుల మీదుగా రూ.లక్ష నగదు బహుమతిని అందుకున్నాడు. ప్రతిభా పురస్కారం అందుకున్న సాకేత్‌ను సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ జీఎస్ఎన్‌రెడ్డి, తేతల నవీన్ తదితరులు అభినందించారు.

వైద్యానికి ఆర్థిక సాయం అందజేత

రావులపాలెం: పెరాలసిస్ కారణంగా కాళ్లు చచ్చుపడిపోయిన బాధితుడికి వైద్య చికిత్స కోసం స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు రూ.11 వేలు నగదు సాయం బుధవారం అందజేశారు. పి.గన్నవరం మండలం ఊడుమూడి గ్రామానికి చెందిన చదలవాడ పెద వెర్రియ్యకి మూడేళ్ల క్రితం పెరాలసిస్ వచ్చి కాళ్లు, చేతులు, నడుము చచ్చుబడిపోయాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో వైద్య చికిత్స కోసం సాయం చేయాలని స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులను కోరగా అతనికి రూ.11 వేల నగదు సాయాన్ని సభ్యులు అందజేశారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ



పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్ వీరభద్రుడు

రామచంద్రపురం: హెచ్‌ఐవీ అవగాహన వారోత్సవాలు సందర్భంగా బాధ/ తులకు స్థానిక ఏరియా ఆసుపత్రిలో బుధవారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ బి.వీరభద్రుడు, డాక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ డాక్టర్ ఆర్ జయప్రసాద్‌లు పాల్గొని హెఐవీపై అవగాహన కల్పించారు. కె.సూర్యకుమారి, జి.వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: పోషక విలువలున్న ఆహారాన్ని తినేందుకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని అంగర పీహెచ్‌సీ వైద్యులు పి.రత్నకుమారి, జీవీ గీతాంజలి అన్నారు. పీహెచ్‌సీ వద్ద బుధవారం టీబీ బారిన పడిన వారికి పోషకాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ జిత్తుక మల్లిఖార్జునరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రఘుదీప్



కపిలేశ్వరపురం: గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్‌గా అంగర సచివాలయం-2 కి చెందిన సర్వేయర్ వేగుళ్ళ రఘుదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని ఎన్జీవో హోంలో సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుబాబు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో తనను ఎన్నుకున్నట్టు రఘుదీప్ బుధవారం తెలిపారు. అలాగే సంఘం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కో ఆర్డినేటర్‌గా కాట్రేనికోన మండలానికి చెందిన బళ్లా ఉమాశంకర్ ఎంపికయ్యారన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రఘుదీప్ అన్నారు.

పేదల ఇంటికి ప్రభుత్వ వైద్యం

కపిలేశ్వరపురం: ఫ్యామిలీ డాక్టర్ అమలు ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఇంటికి ప్రభుత్వ వైద్యాన్ని పారదర్శకంగా అందిస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని అంగర పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రత్నకుమారి అన్నారు. పీహెచ్‌సీ పరిధి పడమర ఖండ్రిక గ్రామంలోని కముజులవారి పేటలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి రాలేని స్థితిలో ఉన్న వృద్ధులు, కిశోరబాలికలు, బాలింతల ఇంటికి వెళ్లి పరీక్షించారు. శిబిరంలో ఎంపీహెచ్‌ఈఓ జుత్తుక మల్లికార్జునుడు, 104, పీహెచ్‌సీ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్య కర్తలు సేవలందించారు.

ఎమ్మెల్సీ పరామర్శ

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ సభ్యులు పితాని సత్యనారాయణ ఇటీవల విద్యుదాఘాతానికి గురై గాయాలు పాలయ్యారు. వ్యవసాయ పని చేస్తుండగా విద్యుత్ లైన్లు ప్రభావానికి చేతి దెబ్బతింది. బుధవారం ఆయన ఇంటికి వెళ్లి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించారు. ప్రమాదంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకూ జాగ్రత వహించాలన్నారు.